



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 13 ఎడిటర్ : పాలగోని రాజేష్ మంగళవారం 04 -02-2025 పేజీలు : 8 వెల : 4-00




## త్వరలో దేశంలో ఏకరీతి టోల్ విధానం

2లో

## కుంభమేళాలలో జనజాతర

- వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం
- మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు
- భక్తుల తాకిడిపై సిఎం యోగి వేకువజామునే సమీక్ష



వివరాలు 2లో


## అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలి


కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క



వివరాలు 2లో

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్



- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు

|| రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ||



## రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

- తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

## బిసి కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

- తెలంగాణాలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
- బిసి గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

2లో



# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ
- ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
- అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం



హైదరాబాద్,సాయి సూర్య

ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్

- మిగతా 2లో పేజిలో

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

మిగతా 2లో



హైదరాబాద్,సాయి సూర్య

బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

హైదరాబాద్,ఫిబ్రవరి3

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ఃాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థియరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి.

ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి.



అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

# రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

(మొదటి పేజి (తరువాయి)

ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ



వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడు ామని ఆయన తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్


ఈ సందర్భంగా జై ముత్యాలమ్మ తల్లి, జై పోతురాజు స్వామి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అనంతరం మంత్రి నారా లోకేష్ ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎమ్ఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, యర్రబాలెం ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జై ముత్యాలమ్మ తల్లి,మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అనంతరం మంత్రి నారా లోకేష్ ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

- నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక..
- 49 మందితో రాష్ట్ర కమిటీ, 15 మందితో కార్యదర్శివర్గం..

నెల్లూరు,ఫిబ్రవరి3

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమామహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏపీ




నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

## త్వరలో దేశంలో ఏకరీతి టోల్ విధానం

ఢిల్లీ, భీమోదయం: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలకవ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. రోడ్లు ఆశించినస్థాయిలో లేకపోవడం,
అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. ప్రస్తుతం మనరోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని రాజ్యసభలో పేర్కొన్నారు.

## కుంభమేళాలలో జనజాతర

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి3ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు.

## బిసి కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

కరీంనగర్,ఫిబ్రవరి3 బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు.

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

(మొదటి పేజి (తరువాయి)



సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు.

## అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అనపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్బంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్దకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బ

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 04
ఫిబ్రవరి 2025

## సాయి సన్నిధిలో వసంత పంచమి వేడుకలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 3
వసంత పంచమి సందర్భంగా చింతపల్లి సాయిబాబా దేవాలయంలో సోమవారం నాడుసరస్వతీ మాతకు పంచామృత అభిషేకం, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి వేద పండితుల సమక్షంలో చిన్నారి చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. వసంత పంచమి సందర్భంగా సాయిబాబా దేవాలయం భక్తులు, చిన్నారులు వారి తల్లిదండ్రులతో కిటకిటలాడింది. అనంతరం అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులకు తీర్థప్రసాదాలు అందజేశామని సాయి సన్నిధి ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ తెలిపారు.

## అంగన్వాడి సెంటర్లో వసంత పంచమి కార్యక్రమం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 3 వసంత పంచమి సందర్భంగా చింతపల్లి మండలం లోని చింతపల్లి 4 వ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సోమవారం నాడు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోలసాని సత్యనారాయణ చిన్నారులకు పలకలు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతీ, విజయ లక్ష్మి, సత్య నారాయణ, అంగన్వాడి టీచర్ పద్మావతి, అంజలి, పద్మావతి, ఆయా పుల్లమ్మ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో (62) ఫిర్యాదులు స్వీకరణ



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 3సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-% 44, ఇతర శాఖలు %-% 18, మొత్తం 62 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సి పల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 3
కేంద్ర బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రం పట్ల చూపిన వివక్షను నిరసిస్తూ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశానుసారం, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు కొంగరా కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ వివక్షను నిరసిస్తూ ఈసీ శేఖర్ గౌడ్ (మామ) తదితర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు.

# పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి

### కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 3 ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఈ నెల 10న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతోపాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న చల్లో హైదరాబాద్

### -లక్ష డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయండి
### -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 03):. ఏబిసిడి వర్గీకరణకై ఫిబ్రవరి 7న లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు డు మూలి మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం యాచారం మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. యాచారం మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో ప్రతి ఒక్క మాదిగ, డబ్బుతో రావాలని, లక్ష డప్పుల మోతలతో దద్దరిల్లాలని, ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు బోడ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్, ఎమ్మెస్పీ అధికార ప్రతినిధి జంగయ్య, సీనియర్ నాయకులు జోగు కృష్ణ, చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, తొట్ట బాలరాజు, జిల్లా వంశీ, కొంగురు జంగయ్య, మస్కు మహేందర్, చెక్క సతీష్, మస్కు నవీన్, జోగు సతీష్, మస్కు మహేందర్, మస్కు పవన్ కళ్యాణ్, మస్కు జనార్ధన్, మస్కు అనిల్, బాలకృష్ణ ముచ్చర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో చిన్నారులచేత అక్షరాభ్యాసం

### -పదవ తరగతి విద్యార్థుల చేత సరస్వతి ఆలయంలో హెూమం
### -చిన్నారుల శ్రేయస్సుకోసం స్వామీజీ సంకల్పం
### -వందలాదిమంది చిన్నారుల అక్షరాభ్యాసం





యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 03): యాచారం మండల పరిధిలో నందు వనపర్తి లో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ ంలో శ్రీ శ్యామల నవరాత్రులు... 2025లో భాగంగా పవిత్ర వసంత పంచమి పురస్కరించుకొని పూజ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ చేత 2 సం. 6 నెలలు వయసు నుండి 3 సం.6 నెలల వరకు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సోమవారం అనంతరం.. పదవ తరగతి విద్యార్థుల చేత శ్రీ మహా సర్వసతి హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల శ్రేయస్సు కోసం సంకల్ప భవన్ పైన స్వామీజీ కరకముల మూలచే సంకల్ప ద్వజ్జావిష్కరణ జరిగింది. రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల నుండి 450 మంది చిన్నారులు అక్షరాభ్యాసంలో పాల్గొన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు సరస్వతీ నమస్తుభ్యం, వరదే కామరూపిణి, విద్యారంభం అనే శ్లోకాన్ని ఆలకించారు. నంది వనపర్తి నగర నిలయ..
నాన్న సరస్వతి నమోస్తుతే అనే శ్లోకాన్ని కూడా ఆలకించారు. దేవాలయం తరపున చిన్నారులకు పలక, బలపం పంపిణీ చేశారు.
సరస్వతి దేవాలయానికి భక్తులు కానుకలు సమర్పించారు. చిన్నారులు అక్షరాభ్యాసంతో భవిష్యత్తులో చదువులో కొనసాగించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్ రెడ్డి, రాఘవేంద్ర శర్మ జలంధర్, నిఖిల్, శివకుమార్, వెంకట్ రెడ్డి, రామనాథం, గణేష్, మాతృ మండలి సభ్యులు రుద్రమ్మ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల.శ్రీనివాస్



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 3 చింతపల్లి మండలం వీటి నగర్ ఆరోగ్య కేంద్ర పరిధిలోని, కురంపల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం నాడు ఆకస్మిక తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అని సూచించారు.గర్భిణీ స్త్రీ లు సాధారణ ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా. కేస రవి, వీటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ,సూపర్వైజర్లు వెంకటాచారి ,పద్మ, ఏఎన్ఎం గాయత్రి, ఆశలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## నీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### - మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్



షాద్ నగర్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 3):షాద్ నగర్ పట్టణము మరియు నియోజకవర్గంలోని మండలాలు ,గ్రామాలలోవేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు సీరియస్ గా పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎక్కడైనా ఒక్కసారి పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.
భైరంపల్లి గ్రిడ్ సెగ్మెంట్ లో వాటర్ సప్లై పుంపులు పదే పదే రిపేర్ అవుతున్న నేపథ్యంలో 19 గ్రామాలకు నీళ్లు సరఫరా లో తలెత్తుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఆ సమస్య పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలాల వారీగా వేసవికాలం యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఎక్లాస్ ఖాన్ పేట్ గ్రామ పరిధిలో గల వడ్డే వాడ కు అతి త్వరలో పైప్ లైన్ వేయటానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ ,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇంట్ర) నాగేశ్వర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్, అబ్దుల్ బారి, అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే శంకర్

**: మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం**



షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్ ప్రతినిధి ( ఫిబ్రవరి 3):షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటేనే గుర్తొచ్చేది వీర్లపల్లి శంకర్ అని వీరేశం అన్నారు.కేశంపేట మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం అధ్యక్షతన కాంగ్రెస్ మండల కమిటీ సమావేశం. నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ మరియు మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు గూడ వీరేశం మాట్లాడుతూ... మన బంగారు తెలంగాణ ను గత ప్రభుత్వం అప్పుల తెలంగాణ గా మార్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీకి చెందుతుందని అన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను, గ్రామాల అభివృద్ధిని మర్చిపోయి కుటుంబ సంపాదన కూడబెట్టడం పది సంవత్సరాలు గడిచిపోయిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్ లో కూడా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా నేడు కాంగ్రెస్ పాలన చేస్తుందని గత 13 నెలల్లో కేశంపేట మండలానికి ఆరు కోట్ల 89 లక్షల 35 వేల రూపాయలను కేటాయించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. కేశంపేట మండల అభివృద్ధికి కృషి చేస్తున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మరియు మంత్రి సీతక్క కు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మండల కాంగ్రెస్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు

. ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, బీసా కరుణాకర్ రెడ్డి ,మండల %ంఒ% సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ ,సురేష్ ,రాజేందర్ రెడ్డి ,సురేష్ రెడ్డి ,రావుల పెంటయ్య,గోపాల్, కోడూరు రాములు భీమయ్య ఎస్ టి సెల్ రుప్రనాయక్ హరీశ్వర్ రెడ్డి ,మనోహర్ గౌడ్ ,ఉస్మాన్, శ్రీధర్ పాల్గొన్నారు.

## రామోజీ ఫిలిం సిటీలో కేటాయించిన ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి కాంగ్రెస్ ప్రభ్యుత్వం 2007 సంవత్సరంలో రామోజీ ఫిలిం సిటీ లో 677 మంది పేదలకు ఇచ్చిన 60 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే ఇవ్వాలని సోమవారం సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఇంటి స్థలాల పట్టాలు ఉన్న లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ 2007 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8ఎకరాల 4గుంటల భూమిని నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చారు. దీనికి లేఅవుట్ నక్ష ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని నమ్మించి కొంతమంది లబ్ధిదారుల నుంచి ఇంటి పట్టాలను కూడా తీసుకున్నారు. గత 17 సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో ఈ ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని అందులో భాగంగానే 2022 నవంబర్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసిన సందర్భంగా రామోజీ ఫీలిం సిటీ యాజమాన్యం సర్వే నెంబర్ 189, 203లో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని తమకు కేటాయిస్తే వేరే సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం అవసరమైన 25 ఎకరాల అసైన్డ్ భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయడానికి అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లిస్తామని రామోజీ వారు అప్పుడున్న కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకున్నారు. రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ నేటి వరకు అటువంటి ప్రయత్నాలు ఏవి జరగడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయల నిధులను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, కే జగన్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు,

జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పి జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్ నరసింహ్మా, ఏం ఆనంద్, ఏ నరసింహ్మా, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, సిపిఎం నాయకులు గూడెం అశోక్, కరుణాకర్ రెడ్డి, అచ్చన రాములు, సిహెచ్ యాదయ్య, పి.దనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం తహాసిల్దార్ కార్యాలయానికి తాళం

## గేటుముందుకాంట్రాక్టర్ దానయ్య నిరసన వ్యక్తం.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి ఇబ్రహీంపట్నం తహాసీల్దార్ కార్యాలయానికి ఓ కాంట్రాక్టర్ తాళంవేసి గేటుబయట నిరసన వ్యక్తం చేసిన సంఘటన ఇబ్రహీంపట్నంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం తాహాసిల్దార్ కార్యాలయం (జెడ్పి గెస్ట్ హౌస్) నిర్మాణం చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా బిల్లు రాలేదంటూ ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన దానయ్య అనే కాంట్రాక్టర్ తహసిల్దారు కార్యాలయం గేట్ కు తాళం వేసి సోమవారం నాడు నిరసన తెలిపారు. కాంట్రాక్టర్ తాళం వేయడంతో రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తాహాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడి తాళం తీయించి పోలీస్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. దీంతో నిరసన సద్దుమణిగింది. కాగా నాలుగు సంవత్సరాల క్రితం రూ.50 లక్షలతో జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని నిర్మించాలని తాసిల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అధికారులు తనను నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని అధికారులు చెప్పడంతో అప్పులు చేసి పూర్తి చేశానన్నారు.

ఆ తర్వాత పలుమార్లు అధికారులను కాంట్రాక్టర్ బిల్లు ఇవ్వాలని అడిగినా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బిల్లు ఇవ్వకపోవడంతో అప్పులు ఇచ్చినవారు ఇంటి దగ్గరికి వచ్చి మా ఇంటికి తాళం వేసి ఇబ్బందులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో తన కుటుంబ సభ్యులు కాపాడారన్నారు. అప్పుల బాధ తీర్చలేక తనకున్న భూమిని, ప్లాటుని అమ్మి అప్పులు కట్టినా ఇంకా పూర్తి అవ్వలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు బిల్లు అందజేసి ఆదుకోవాలని దానయ్య కోరారు.

## గ్రామపంచాయతీలలో ఓటర్ జాబితా విడుదల

### ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో నరేందర్ రెడ్డి



యాచారం సూర్య న్యూస్( ఫిబ్రవరి 03):. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. యాచారం మండలంలో 24 గ్రామపంచాయతీలలో ఓటరు జాబితా నోటీస్ బోర్డులో ప్రచురించారు. ఓటర్లందరూ ప్రతి ఒక్కరు సరిచూసుకోవాలని యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఒక్క ఓటర్ సరిచూసుకునే విధంగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు..

## గాంధీజీ లో సామూహిక అక్షరాభ్యాసం




నాంపల్లి, ఫిబ్రవరి,03(సూర్య టుడే)మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థలు, మండలంలోని తుమ్మలపల్లి అంగన్వాడి సెంటర్లో వసంత పంచమి సందర్భంగా సోమవారం సామూహిక అక్షరాబ్యాసం ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించడం జరిగిందీ. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి,వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా అడ్మిషన్ పొందిన చిన్నారుల చేత పలక, బలపం పట్టించి అక్షరాభ్యాసం చేపట్టారు. చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్స్ వెంకటేశం, రాజేశ్వరి, అంగన్వాడి, గాంధీజీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో దొంగ బంగారం

## వ్యాపారుల అరెస్ట్ చేసిన యస్ఐ కాశినాథ్




జహీరాబాద్ సూర్య న్యూస్ ఫిబ్రవరి 3జహీరాబాద్ పట్టణంలోని ఎస్ఎండి జువెలరీస్ యజమానులు మహబూబ్ పాషా, అఫ్రిది పాషా, సమాధాని భాష ముగ్గురు వ్యాపారస్తులు కలిసి బంగారు ఆభరణాలను ప్రజల వద్ద నుండి తీసుకొని బంగారు అభరణాల డిజైన్ మార్చి, మెరుగుపరిచి ఇస్తామని తీసుకొని వెళ్లి బంగారు ఆభరణాలు ఇవ్వకుండా, ఎగ్గొట్టేందుకు గాను షాప్ మూసివేసి పారిపోయారు. వీరు వినియోగదారుల నుండి తీసుకున్న బంగారు ఆభరణాల విలువ దాదాపు 80 లక్షల వరకు ఉంటుందని జహీరాబాద్ యస్ఐ కాశినాథ్ తెలిపారు.బంగారు ఆభరణాలు తీసుకొని పారిపోయిన బంగారు వ్యాపారస్తులు బంగారు దుకాణాన్ని ఖాళీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా జహీరాబాద్ పోలీసులు ముగ్గురు వ్యాపారస్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

## నిలిచిపోయిన ఉత్తరాల సేవలను

## కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలి : కాసాల



చండూర్ ఫిబ్రవరి 3 (సూర్య టుడే): చండూర్ పోస్ట్ ఆఫీస్ యందు ఉత్తరాల సేవలు సాంకేతిక కారణాలతో ఐదు రోజులుగా నిలిచిపోయాయని వెంటనే ఇట్టి సేవలు సంబంధిత శాఖ ఉన్నతాధిదకారులు స్పందించి పునరుద్ధరించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన ఇక్కడి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చండూర్ పోస్ట్ ఆఫీస్ యందు ఐదు రోజులుగా ఉత్తరాల సేవలు నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం తగదని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

సూర్య తెలుగు దిన పత్రిక
మంగళవారం 04 ఫిబ్రవరి 2025

# పెద్దగట్టులో జాతర సందడి

## దురాజ్‌పల్లి ఆలయానికి దేవరపెట్ట రాక

సూర్యాపేట,ఫిబ్రవరి3: రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్‌పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరపె÷-టటెలోని దేవతామూర్తులైన లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవరపెటటెను ఓ లింగా?ఓ లింగా అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవరపె÷-టటె తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవరపె÷-టటెను శనివారం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, డైరెక్టర్లు మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన మల్లయ్య, కుల పెద్దలు మెంతబోయిన పెద్ద నాగయ్య, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన బుచ్చయ్య, మెంతబోయిన సందయ్య, మెంతబోయిన గంగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదిన నామినేషన్ వేయనున్న పిడిఎఫ్ అభ్యర్థి

గుంటూరు,ఫిబ్రవరి3: కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు ఈనెల 10వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సభ నిర్వహించి అక్కడి నుండి భారీ ప్రదర్శనగా జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి అక్కడ నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.

## విమానం రెక్కల్లో మంటలు..తప్పిన ముప్పు

వాషింగ్టన్,ఫిబ్రవరి3 విమానం టేకాఫ్ అవుతుండగా అకస్మాత్తుగా దాని రెక్కల్లో మంటలు చెలరేగిన సంఘటనా జార్జిబుష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. హ్యూస్టన్ నుంచి న్యూయార్క్ వెళ్లే యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానం టేకాఫ్ అవుతుండగా ప్రమాదం జరిగింది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై విమానం అత్యవసర తలుపులు తెరవడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు , ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని హ్యూస్టన్ ÷ర్ డిపార్ట్ మెంట్ తెలిపింది.ప్రమా సమయంలో విమానంలో మొత్తం 104 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు సమాచారం. వెంటనే ఎయిర్ పోర్టులోని అగ్నిమాపక వాహనాలు మంటలను ఆర్పివేశాయి.

## జాతుల మధ్య ఘర్షణను రేపేలా సిఎం ఆడియో

### ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించిన సుప్రీం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ రగిలిపోతోంది. హింసను ప్రేరే పించడం వెనక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ హస్తం ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆడియోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఆడియో క్లిప్‌కు సంబంధించి ప్రభుత్వ ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు సంబంధించి కొన్ని ఆడియోలు లీక్ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో హింసను ప్రేరేపించారని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఆడియో క్లిప్‌లను దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ అయిన 'ట్రూత్ ల్యాబ్స్' పరిశీలించిందని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. అందులోని వాయిస్.. సీఎం గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చిందన్నారు. వాదనలు విన్న అనంతరం.. ఈ ఆడియోలకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ సీఎఫ్ఎస్ఎల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. కాగా.. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరకాలంగా మణిపుర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసను నిలువరించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సీఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయి.

## బిసిల జనాభా తక్కువ చేసి చూపారు

హైదరాబాద్,ఫిబ్రవరి3 కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపించారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. వాస్తవ విరుద్ధంగా నివేదిక ఉందన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ' ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది. భారాసకు పట్టిన గతే త్వరలోనూ కాంగ్రెస్ ప్రభుత్వానికీ పడుతుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ చూసి దేశ ప్రజలంతా సంతోషపడుతున్నారని తెలంగాణ పాయల్ శంకర్ అన్నారు. గడచిన 75 ఏళ్లల్లో ఎప్పుడూ ఇలాంటి బడ్జెట్ రాలేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీల గురించి మాట్లాడాలన్నారు.

# సుంకాలపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

## -ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదు- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 సుంకాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝుళిపించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు భారత్‌ను టారిఫ్ కింగ్ అని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో భారత్ ఆందోళన చెందుతుందా..? అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దీనిపై ఎలాంటి ఆందోళన చెందడం లేదు. భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని మేం కోరుకుంటున్నాం. మా సేవల రంగంలో బలంగా ఉన్నాం. సాఫ్ట్‌వేర్, ఏఐ, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యం కలిగిఉంది. మన బలాలేంటో మనకు తెలుసు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. భారత్‌లో అందుబాటులో లేని




కొన్ని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలి. అలాంటి వాటిపై అధిక సుంకం విధించి, భారత్‌లోకి రాకుండా ఆపడం వల్ల ఏ ప్రయోజనం లేదు. ఉత్పత్తి, తయారీ, ఎంఎస్ఎంఈలకు సంబంధించి భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది' అని మంత్రి వెల్లడించారు. ట్రంప్ వాణిజ్య యుద్ధ ప్రభావం భారత్‌పై ఎలా ఉండనుంది..? అనే ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. 'ఆ టారిఫ్‌ల ప్రభావం పరోక్షంగా మనపైనా ఉండొచ్చు. అయితే అది ఏ స్థాయిలో ఉండనుందనేది ప్రస్తుతానికి అంచనా వేయలేం. మేం మాత్రం అత్యంత అప్రమత్తతతో పరిస్థితులను గమనిస్తున్నాం' అని తెలిపారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25? చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10? సుంకం విధిస్తూ తాజాగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. తాము చేసిన సాయానికి ప్రతిఫలం ఇదా అని కెనడా వాపోగా, తాజా పరిణామాల వేళ తాము తలవంచబోమని మెక్సికో తేల్చిచెప్పింది. ట్రంప్ చర్యలపై మండిపడిన చైనా.. డబ్ల్యూటీవోలో సవాలు చేస్తామని ప్రకటించింది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ లాంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

# కుంభమేళా తొక్కిసలాట ఘటనపైచర్చించాలి

## పార్లమెంటులో విపక్షాల ఆందోళన- తిరస్కరించిన స్పీకర్, డిప్యూటి ఛైర్మన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహ రించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమ య్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ ఛైర్మన్




పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

## భారత్ రూపాయి మరింతగా పతనం

## డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక




న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదే శాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తం గా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి.

యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి.

# సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

## నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక..

## 49 మందితో రాష్ట్ర కమిటీ, 15 మందితో కార్యదర్శివర్గం..



నెల్లూరు,ఫిబ్రవరి3 భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమా మహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏవీ నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా),

బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

## సంపాదకీయం

# యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ధంకా బజాయిస్తున్నారు.

మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి.

ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# మంచినీటి పేరుతో కాలుష్యనీటి సరఫరా

- పాడైన పైపులు..కలుషిత నీటితో జనం అవస్థలు
- అనేక రాష్ట్రాల్లో కలుషిత నీటినే సేవిస్తున్న ప్రజలు
- శాశ్వత చర్యలకు పూనుకోని రాష్ట్ర ప్రభుత్వాలు




న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాఉలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాలు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్య. ఎన్‌ఎస్ఎస్ఓ డేటా ప్రకారం దేశంలో దాదాపు 95 శాతం కుటుంబాలు తాగునీటి సరఫరాకు అనుసంధానంగా ఉంటున్నాయి. పైపుల నీళ్లు, గొట్టపుబావులు, రక్షితబా వులు, ప్యాకేజీ నీళ్లు, ఈ విధంగా అందుతు న్నాయి. అయితే ఈ విధంగా సరఫరా అవుతున్న నీళ్లన్నీ సురక్షితం అని ఎవరూ నమ్మకంగా చెప్పలేక పోతున్నారు. ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ సైతం సురక్షి తంకాదని పరిశోధనలుచెబుతున్నాయి. ప్రపంచ స్థాయి నీటి నాణ్యత సూచికలో మొత్తం 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ 2018 లో వెలువరించిన తన 'కాంపోజిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్' లో వెల్లడించింది. దాదాపు 70శాతం నీళ్లు కాలుష్యపూరితంగా ప్రకటించింది. ప్రతి రోజూ నదులు, ఇతర నీటి వనరుల్లో 40 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు కలుస్తున్నాయని అంచనా. చాలా స్వల్పస్థాయిలోనే నీటి ప్రక్షాళన జరుగుతోంది. ఆ నీరు కూడా పైపుల ద్వారా ప్రవహించి చివరకు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం పాతపైపులు, మురికినీరు పారే సూయెజ్ లైన్ల అనుసరించి ఈ పైపు నీళ్లు పారుతుండడం కలుషితం కావడానికి దారితీస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని గంటల వరకే పైపుల ద్వారా నీరు సరఫరా అవుతుండగా, పైపులు లీకై చాలావరకు నీళ్లుమట్టిలో కలిసిపోతుండటం పరిపాటిగా జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మల మూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వినియో గిస్తున్నారని 2022 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. నీటిసరఫరా చెప్పుకోత గినంతగా మెరుగుపడినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సరఫరాలో లోటు కనిపిస్తోంది.

హర్ ఘర్ జల్ అన్న నినాదం మేరకు కూడా ఇంటింటికీ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు, పార్టీలు మంచినీటి సమస్యను తమ రాజకీయ ప్రయోజ నాలకోసం వాడుకుంటున్నాయి.

మిషన్ భగీరథ ఓ పెద్ద మోసం అని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ తీరుపై విమర్శలు గుప్పించింది. బిఆర్ఎస్ కూడా మిషన్ భగీరథతో సురక్షిత నీటిని తెలంగాణ వ్యాప్తంగా ఇచ్చామని బుకాయించింది. 2019లో ముంబైలో పైపుల ద్వారా సరఫరా అయ్యే నీళ్లు నూటికి నూరుపాళ్లు సురక్షితమని పాలకవర్గాలు ప్రకటించాయి. కానీ అంతకుముందు వానాకాలం వచ్చేసరికి ముంబై నగరమంతా నీటి సంబంధిత వ్యాధులతో జనం అల్లాడిపోయారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంచినీటి సమస్యను పరిష్కరించడమే తమ ప్రాధాన్యంగా ఓటర్లకు హామీఇచ్చారు. తాగునీటి సరఫరా తలసరి వాటా 9 లక్షల లీటర్ల నుంచి 10 లక్షల లీటర్ల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. వాడుక నీటిని రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించేలా చేస్తామన్నారు. కానీ చెన్నై సబర్బన్ ప్రాంతం పల్లవరంలో తుపాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసి అక్కడి మంచినీటి వ్యవస్థ దెబ్బతింది. పైపుల ద్వారా వచ్చే కలుషిత నీరు తాగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 34 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే మంచినీటి సమస్యను ఎన్నికల సమయంలో ప్రచార ఆయుధంగా రాజకీయ పార్టీలు, పాలకులు ఎలా ఉపయోగించుకుంటున్నారో స్పష్టమయ్యింది.2023లో గ్రామీణ కుటుంబాల్లో కేవలం 40శాతం మాత్రమే తమ ప్రధాన నీటి వనరుగా పైపు నీళ్లను వాడుకున్నారు.

అదే విధంగా అర్బన్ కుటుంబాలు 70 శాతం పైపు నీళ్లను వినియోగించారు. ఈ క్రమంలో మంచినీటిని ..మంచినీటిగా సరఫరా చేసే వ్యవస్థలను మెరుగుపర్చాలి. పకడ్బందీగా మంచినీటిని సరఫరా చేయాలి. అలా చేయడం ద్వారా ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి.

# దూకుడు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

- పనామా కాలువను స్వాధీనంచేసుకుంటామని ప్రకటన
- కీలక పరిణామాలు ఉంటాయిన హెచ్చరికలు



వాషింగ్టన్,ఫిబ్రవరి3: బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తు న్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకా లతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ 'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

# చైనా డీప్‌సీక్ దూకుడుకు చెక్ పెట్టే యత్నం

**డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్ ఆవిష్కరరణ**




వాషింగ్టన్,ఫిబ్రవరి3: కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా 'డీప్‌సీక్'.. దిగ్గజ ఏఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈనేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ 'ఓపెన్ ఏఐ ' కీలక ప్రకటన చేసింది. 'డీప్ రీసెర్చ్ ' పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ పది నిమిషాల్లోనే చేసి పెడుతుందని కంపెనీ వెల్లడించింది. 'ఓపెన్ ఏఐ తదుపరి ఏజెంట్ డీప్ రీసెర్చ్ స్వతంత్రంగా పని చేయగలదు. మీరు ప్రాంప్ట్ ఇస్తే.. చాట్‌జీపీటీనే వందలాది ఆన్‌లైన్ సోర్సులను విశ్లేషించి.. రీసెర్చ్ అనలిస్ట్ స్థాయిలో సమగ్ర నివేదిక రూపొందిస్తుంది' అని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది.

టోక్యోలో ఉన్నతస్థాయి సమావేశానికి ముందు కంపెనీ ఈ టూల్‌ను ఆవిష్కరించింది.ఓపెన్‌ఏఐ చీఫ్ శామ్ ఆల్ట్‌మన్ ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, టెక్ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ అధినేత మసయోషి సన్‌తో ఆయన చర్చలు జరపనున్నారు. ఓపెన్‌ఏఐ, సాఫ్ట్‌బ్యాంక్, ఒరాకిల్ కలిసి 'స్టార్‌గేట్' పేరుతో సంయుక్త ప్రాజెక్టును ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ కృత్రిమ మేధలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుం దని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు.

ఇదిలాఉండగా.. చైనా కు చెందిన 'డీప్‌సీక్ ' ఇటీవల అమెరికా టెక్ స్టాక్స్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. హాంగ్జౌకు చెందిన ఈ ఏఐ రీసెర్చ్ సంస్థ.. కొన్ని రోజుల కిందట ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. ఓపెన్‌ఏఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలో పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడంతో డీప్‌సీక్ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాదు.

. టెస్ట్ ఏఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చిస్తున్న వేళ.. డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఏఐ మోడల్‌ను రూపొందించడం గమనార్హం.




## డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి.. ఎందుకంటే..




కెనడా, మెక్సికో, చైనాలపై ట్రంప్ సుంకాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం భయాలను రేకెత్తించాయి. దీంతో సోమవారం (ఫిబ్రవరి 3, 2025) భారత రూపాయి విలువ 67 పైసలు తగ్గి %ఖూ% డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి 87.29కి చేరుకుంది.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి డాలర్‌తో) పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

### ట్రంప్ బెదిరింపులు..

ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక (%ణశీశ్రీశ్రీఖతీ ×అఎవఞ%) వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.

### ఇతర దేశాల కరెన్సీలు కూడా..

ఈ పరిణామాలు యూరో, %+దీూ%, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, %+దీూ% 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి %ఖూణ% 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.

### ఈ సుంకాల విషయంలో..

ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ నష్టాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు..




అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశీయ సూచీలు సోమవారం ఉదయం భారీ నష్టాలతో ప్రారంభ మయ్యాయి. ఈ వారంలో 5,6 తేదీలలో ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ జరగనుంది. కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా ఏఫ్ఎమ్‌సీజీ, బడ్జెట్ కేటాయింపుల వల్ల వ్యవసాయ ఆధారిత స్టాక్స్ మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. శనివారం ముగింపు (77, 505)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 500 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో దాదాపు 750 పాయింట్లు కోల్పోయి 76, 756 వద్ద కనిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 672 పాయింట్లు కోల్పోయి 76, 833 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 239 పాయింట్ల నష్టంతో 23, 243 వద్ద కొనసాగుతోంది.

# ఆస్ట్రేలియన్ క్రికెట్ 2025 అవార్డ్స్ ..

## అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్న ట్రావిస్ హెడ్

ఆస్ట్రేలియన్ క్రికెట్ అవార్డ్స్ 2025 ప్రకటించారు. ఈసారి ట్రావిస్ హెడ్ (30) ప్రతిష్టాత్మకమైన అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్నాడు. అలానే మెన్స్ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా అందుకున్నాడు. హెడ్ గత సంవత్సరంలో ఆస్ట్రేలియా తరఫున అద్భుతంగా రాణించాడు. టెస్టులు, వన్డేలు, టీ20%×%లలో కలిపి 1,427 పరుగులు చేశాడు. టెస్టులు, టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. వన్డేల్లో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో దూకుడు, కీలక సమయాల్లో పరుగులు చేయగల సత్తాతో హెడ్ ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతడి కెరీర్‌ను 2021 యాషెస్ సిరీస్‌లో బ్రిస్బేన్‌లో చేసిన సెంచరీ మలుపు తిప్పింది. అప్పటి నుంచి హెడ్ అటాకింగ్‌ని అలవాటుగా మార్చుకున్నాడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలన్ బోర్డర్ మెడల్‌ను ప్రతి సంవత్సరం ఆస్ట్రేలియా అత్యుత్తమ మేల్ క్రికెటర్‌కి ప్రదానం చేస్తారు. ఆటగాళ్లు, మీడియా, అంపైర్‌ల నుంచి స్వీకరించిన ఓట్ల ఆధారంగా విజేతను ఎంపిక చేస్తారు. హెడ్ 208 ఓట్లతో గెలిచాడు. తర్వాతి స్థానాల్లో జోష్ హేజిల్‌వుడ్ (158 ఓట్లు), పాట్ కమిన్స్ (147 ఓట్లు) ఉన్నారు. శ్రీలంక టెస్ట్ పర్యటనలో ఉన్న హెడ్ ప్రత్యక్షంగా అవార్డును అందుకోలేకపోయాడు. వర్చువల్‌గా అవార్డును స్వీకరించాడు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. మరోవైపు బెలిండా క్లార్క్ అవార్డు (ఉత్తమ మహిళా క్రికెటర్)ను అన్నాబెల్ సదర్లాండ్ గెలుచుకుంది. మెన్స్ %ు20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఆడమ్ జంపా నిలిచాడు. మహిళల %ు20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును జార్జియా వేర్‌హామ్ అందుకుంది. డొమెస్టిక్ దేశీయ ప్లేయర్స్ ఆఫ్ ది ఇయర్‌గా బ్యూ వెబ్‌స్టర్




(మెన్స్), జార్జియా వోల్ (ఉమెన్స్) నిలిచారు. బ్రాడ్‌మాన్ యంగ్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు సామ్ కొన్‌స్టాస్‌ను వరించింది.


# సంజూ శాంసన్‌కు తీవ్ర గాయం

## నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్‌కు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ ఇండెక్స్ ఫింగర్ విరిగినట్లు సమాచారం. జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్ సంజూ గ్లోవ్స్‌కు బలంగా తాకడంతో చూపుడు వేలు విరిగినట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఈ గాయం కారణంగా అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు సంజూ శాంసన్ దూరం కానున్నాడు. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సంజూ శాంసన్.. తన స్వస్థలం తిరవనంతపురం వెళ్లాడు. త్వరలోనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరి రిహాబిలిటేషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత సంజూ మళ్లీ ఆటను మొదలు పెట్టనున్నాడు. 'సంజూ శాంసన్ కుడి చేతి చూపుడు వేలు విరిగింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతనికి ఐదు నుంచి 6 వారాల సమయం పట్టనుంది. కాబట్టి అతను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలు లేవు. జమ్మూ కశ్మీర్, కేరళ మధ్య ఫిబ్రవరి 8-12 మధ్య పుణె వేదికగా జరగనుంది. ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే ఛాన్స్ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లోనూ పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆఖరి టీ20లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో జోఫ్రా ఆర్చర్ వేసిన మూడో బంతినే సంజూ శాంసన్ గ్లోవ్స్‌కి బలంగా తాకింది. అయితే సంజూ శాంసన్ గాయంపై ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సంజూ శాంసన్ సైతం స్పందించలేదు. రాజస్థాన్ రాయల్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంజూ శాంసన్ దూరమవ్వడం ఆ జట్టుకు తీరని లోటే. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఆ సమయంలోపు అతను కోలుకుంటాడని సంజూ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిన గోల్‌కీపర్



కెరీర్‌లో 131 గోల్స్ సాధించిన రొసారియో సెని ఫుట్‌బాల్ గేమ్?లో గోల్స్ చేయడంలో అరుదైన రికార్డు నెలకొల్పిన గోల్ కీపర్ గురించి విన్నారా? ఎక్కడైనా గోల్ కీపర్ గోల్స్ ఆపుతాడు కానీ? చేస్తాడా? అంటారా? దాదాపు అలా జరగదు. కానీ బ్రెజిల్ గోల్ కీపర్ 'రోసారియో సెని' మాత్రం ప్రత్యేకం. ఫుట్‌బాల్ గోల్ కీపర్‌గా ఉంటూనే తన కెరీర్‌లో 100 కంటే ఎక్కువ గోల్స్ చేశాడు. ఏకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్నాడు. రొసారియో సెని తన కెరీర్‌లో ఫ్రీ-కిక్‌లు, పెనాల్టీల ద్వారా 131 గోల్స్ చేశాడు. కొన్ని నివేదికలు 128 గోల్స్ అని చెబుతున్నాయి. రొసారియో సెని సావో పాలో ఫుట్‌బాల్ క్లబ్ తరఫున రెండు దశాబ్దాలకు పైగా (1990-2015) ఆడాడు. 2015లో 42 సంవత్సరాల వయస్సులో సావో పాలో నుంచి రిటైర్ అయ్యాడు. అతడు వాస్తవానికి గోల్ కీపర్. కోర్టులో లాస్ట్ డిఫెండర్‌గా, బాల్ గోల్ వెళ్లకుండా ఆపడం అతడి బాధ్యత. అయినా అతడి కెరీర్‌లో ఫ్రీ-కిక్‌ల ద్వారా 59 గోల్స్, పెనాల్టీ కిక్‌ల ద్వారా 69 గోల్స్ చేశాడు. సెనీకి సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏంటంటే, దాదాపు తన కెరీర్ మొత్తం 'సావోపాలో ఫుట్‌బాల్ క్లబ్'తోనే గడిచింది. అతడు క్లబ్ తరఫున అత్యధికంగా 1237 మ్యాచ్‌లు ఆడాడు. బ్రెజిల్ జాతీయ జట్టు తరఫు 17 మ్యాచ్‌లు ఆడాడు. అయితే జాతీయ జట్టు తరఫున ఒక్క గోల్ కూడా చేయలేకపోయాడు. సావోపాలోతో 25 సంవత్సరాలు గడిపిన సెని, క్లబ్ కోసం అనేక ట్రోఫీలు గెలిచాడు. ఇందులో 20 మేజర్ టైటిల్స్ ఉన్నాయి. ఇందులో మూడు బ్రెజిలియన్ డొమెస్టిక్ లీగ్ టైటిల్స్, రెండు కోపా లిబర్టాడోర్స్, ఒక ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ ఉన్నాయి. సెని 2005 ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వ్యక్తిగతంగా గోల్డెన్ బాల్ అవార్డు గెలుచుకున్నాడు. సెనితో పాటు పరాగ్వే దిగ్గజ గోల్ కీపర్ లూయిస్ చిలవర్ట్ కూడా గోల్స్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. తన కెరీర్‌లో 67 గోల్స్ చేశాడు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 04 ఫిబ్రవరి 2025

# గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి

ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్‌చేశాడు.



# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.

# రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన "సంక్రాంతికి వస్తున్నాం"



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.

ంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి..

జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.

# ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..



మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది



# నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె

నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com